www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
01 అక్టోబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com




భూ కుంభకోణం చేసిన వారిపై

### కలెక్టర్ ఉక్కు పాదం

- గడ్డపోతారం పంచాయతీ పరిధిలో భూ కుంభకోణం
- వివిధ సర్వే నెంబర్లలో కన్నేసిన భూ బకాసురులు

4



### గృహలక్ష్మితో పేదల సొంతింటి కల సహకారం

- అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి
- 117 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాల పంపిణీ

4



### ప్రపంచ హృదయ దినోత్సవ అవగాహన

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర వేద శాస్త్ర ప్రవర్తక సభ
- మూడు రోజుల పాటు చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్ష సభలు

3




# గెలుపే లక్ష్యంగా అంజన్న అడుగులు..

## హ్యాట్రిక్ విజయం తథ్యమేనా?

- ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు సవాల్.
- బిఆర్ఎస్ గెలుపు కోసం వ్యూహాత్మక అడుగులు.









షాద్ నగర్,విశాలభారతి: బిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయం అందించేందుకు గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ షాద్ నగర్ అభ్యర్థి వై.అంజయ్యయాదవ్ అడుగులు వేస్తున్నారు.పార్టీ నుంచి మూడు సార్లు పోటీ చేసే అవకాశాన్ని అందిపుచ్చుకున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తొలిసారి ఓడినా, రెండుసార్లు ఘనవిజయం అందుకున్నారు. తిరిగి కేసీఆర్ నాలుగోసారి అంజయ్యయాదవ్ కే అవకాశం కల్పించడంతో ఈసారి ఎన్నికలలో విజయం సాధించి తమ నేత హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంటాడని నేతలు, కార్యకర్తలు ఎంతో నమ్మకంతో ఉన్నారు.

**బిఆర్ఎస్ కు అంజన్ననే అట్రాక్షన్..**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంతో షాద్ నగర్ నియోజకవర్గంలో మరోసారి అధికారం నిలబెట్టుకోవాలన్న లక్ష్యంతో ఉన్న అధికార బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ యే అట్రాక్షన్ గా నిలుస్తున్నాడు. నిత్యం ఏదో ఒక కార్యక్రమం ద్వారా ఆయన ప్రజల్లో ఉంటూ వస్తున్నారు. ఏడు పదులు దాటిన వయసులో కూడా ఉత్సాహంగా నవ యువకుడిలా ప్రజల మధ్య తిరుగుతున్నారు.

రాజకీయ అనుభవశాలిగా, సౌమ్యుడిగా, పనిచేసే నాయకుడిగా పేరు ఉన్న ఆయన తన అభివృద్ధి కార్యక్రమాలనే ఆయుధాలుగా రెండు విడతలు నియోజకవర్గంలో ఘనవిజయం సాధించారు. తొలివిడత కంటే అత్యధిక మెజారిటీతో రెండవసారి విజయాన్ని అందుకున్నారు. ఈసారి అంతకుమించే అన్న తరహాలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారాలను కొనసాగిస్తూనే ఇంకోవైపు కాంగ్రెస్, బీజేపీల రాజకీయ వ్యూహాలను తిప్పికొట్టేందుకు వ్యూహాలను సిద్ధం చేసిందనే చెప్పవచ్చు.నియోజకవర్గంలో అత్యంత బలంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ మరోసారి షాద్ నగర్ నియోజకవర్గంలో విజయం సాధించేందుకు పావులు కదుపుతుంది.

**పోలీస్ పటేల్ నుంచి ఎమ్మెల్యే దాక..**

కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో 1950 మే 10వ తేదీన జన్మించిన ఎమ్మెల్యే

..మిగతా 2 లో



సొంతింటి కలను సాకారం చేయడమే

# 'గృహలక్ష్మి' లక్ష్యం

2

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మూడు వేల మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పత్రాల పంపిణీ
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పేదవాడికి సొంతిల్లు..

## కేసీఆర్ దొర ప్రజల సమస్యలు కనిపించడం లేదా?

- బంగారు తెలంగాణ చేస్తా అంటివి.. బ్రతుకుదెరువులేని తెలంగాణగా మార్చితివి .
- ఇంకెన్ని రోజులు అబద్దాలతో ప్రజలను మభ్యపెడతారు.
- మీ భరతం పట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.
- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.

2



# గెలుపే లక్ష్యంగా అంజన్న అడుగులు..

**మొదటిపేజీ తరువాయి**

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ వ్యవసాయ కుటుంబానికి చెందిన ఆగయ్య, కృష్ణమ్మ దంపతులకు జన్మించారు. సతీమణి లక్ష్మమ్మ, కుమారుడు రవీందర్ యాదవ్, మురళి యాదవ్ ఇతని కుటుంబం. వ్యవసాయదారుడుగా సాదాసీదా జీవితాన్ని అనుభవిస్తూ, అప్పట్లో నాటక కళాకారుడుగా కూడా గుర్తింపు పొందిన అంజయ్య యాదవ్ మాల్ పటేల్ గా, పోలీస్ పటేల్ గా పని చేశారు. తరువాత రాజకీయాల వైపు ఆకర్షితుడై ఎన్టీ రామారావు పిలుపునందుకొని తెలుగుదేశం పార్టీలో చేరారు. 1987లో కేశంపేట మండల ఎంపీపీగా పనిచేశారు. 2001లో జడ్పిటిసి సభ్యుడుగా కొనసాగుతూనే కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరి ఉద్యమ జెండా పట్టుకున్నారు.

**ఉద్యమం నుంచి కేసీఆర్ వెంటే..**

తెలంగాణ ఉద్యమం సమయం నుంచి అంజయ్యయాదవ్ కేసీఆర్ వెంటే ఉంటూ చేదోడు వాదోడుగా పనిచేస్తూ వస్తున్నాడు.వివాదాలకు తావులేకుండా నియోజకవర్గ అభివృద్ధియే లక్ష్యంగా తనపని తాను చేసుకుంటూ పోతూ నియోజకవర్గ ప్రజలకు దగ్గరయ్యాడు. నియోజకవర్గ అభివృద్ధిలో అంజన్న తనదంటూ ఒక ముద్ర వేసారు.ఈసారి గెలుపొందితే మూడోసారి ఏర్పాటు కూడా ఏర్పాటు చేసే బిఆర్ఎస్ క్యాబినెట్ లో మంత్రిగా అంజన్నకు అవకాశం దక్కుతుందని నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంతో నమ్మకంతో వున్నారు.

## భూ కుంభకోణం చేసిన వారిపై కలెక్టర్ ఉక్కు పాదం

- **గడ్డపోతారం పంచాయతీ పరిధిలో భూ కుంభకోణం**
- **వివిధ సర్వే నెంబర్లలో కన్నేసిన భూ బకాసురులు**
- **పంచాయతీ కార్యదర్శి కీలక వ్యక్తిగా వ్యవహరించినట్టు సమాచారం**
- **పంచాయతీ కార్యదర్శి సస్పెండ్**
- **సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గానికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన కలెక్టర్.**




**జిన్నారం, విశాల భారతి:** జిన్నారం మండలం గడ్డపోతారం పంచాయతీ పరిధిలోని సుమారు 6 ఎకరాల భూమి పై కన్నేశారు. అమాయకులకు మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు స్వాహా చేశారు. వివరాల్లోకెళితే గడపతారం పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 72, 80, 83, 84, 85, 89 అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇంటి నెంబర్లు కేటాయించారు. వీటి ఆధారంగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుటకు ప్రయత్నం చేశారు. పంచాయతీ కార్యదర్శి నవీన్ కీలకంగా వ్యవహరించినట్లు తేలడంతో జిల్లా కలెక్టర్ శరత్ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ, సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు పాలకవర్గానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.



## బతుకమ్మ ఘాట్ పనులను పరిశీలించిన బాల్ రెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని బతుకమ్మ ఘాట్ పనులను శనివారం నాడు మాజీ జెడ్పిటిసి కోలన్ బాల్ రెడ్డి పరిశీలించారు. ఎటువంటి ఆటంకం కలగకుండా సక్రమంగా ప్రత్యేక ఘాట్ పనులను పూర్తిచేయాలని అక్కడున్నవారికి సూచించారు. అన్ని విధాల వసతులు కల్పించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి కిరణ్ రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## సొంతింటి కలను సాకారం చేయడమే 'గృహలక్ష్మి' లక్ష్యం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **మూడు వేల మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ పత్రాల పంపిణీ**
- **సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పేదవాడికి సొంతిల్లు..**

**పటాన్ చెరు(జిన్నారం) విశాలభారతి :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఒకవైపు మరో వైపు ఖాళీ సొంత జాగా ఉంటే మూడు లక్షల రూపాయల గృహలక్ష్మి పథకాన్ని అందిస్తూ సీఎం కేసీఆర్ పేదల పాలిట ఆత్మబంధువుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో గల ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని నిరుపేదలకు 3 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా మూడు వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. మహిళల పేరుపై ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తూ మూడు విడతల్లో డబ్బును అందజేయడం జరుగుతుందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో దళారుల ప్రమేయం లేకుండా అర్హులైన వారికి పథకాన్ని వర్తింప చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, లబ్ధిదారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేసీఆర్ దొర ప్రజల సమస్యలు కనిపించడం లేదా?





- **బంగారు తెలంగాణ చేస్తా అంటివి - బ్రతుకుదెరువులేని తెలంగాణగా మార్చితివి .**
- **ఇంకెన్ని రోజులు అబద్దాలతో ప్రజలను మభ్యపెడతారు.**
- **మీ భరతం పట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.**
- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్, విశాలభారతి:** తెలంగాణ వస్తే బంగారు తెలంగాణ చేస్తామని చెప్పి బ్రతుకుదెరువులేని తెలంగాణగా మార్చారని, ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుతో అసంతృప్తిగా వున్నారని రాబోయే ఎన్నికలలో మీ భరతం పట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు.శనివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో శనివారం కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులకు అభివృద్ధిపై ధ్యాస లేదు. దోచుకోవడం దాచుకోవడం పైనే వుందన్నారు. బిఆర్ఎస్,బీజేపీలు ప్రజలను మళ్ళీ మోసం చేసేందుకు చూస్తున్నాయని, ఇంకెన్ని రోజులు అబద్దాలతో ప్రజలను మభ్యపెడతారని,ఇక మీ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు.నిర్దవెల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు వీర్లపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు.అనంతరం కేశంపేట మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న మధ్యాన్నభోజన కార్మికులు, ఆశాకార్యకర్తలకు ఆయన సంఘీభావం ప్రకటించారు.బంగారు తెలంగాణలో బంగారు తాకట్టు పెట్టి మధ్యాన్నభోజన కార్మికులు పిల్లల కడుపు నింపుతున్న సకాలంలో బిల్లులు ఇవ్వక వారి కడుపు కొడుతుండటం దారుణం అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా తమ ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశాకార్యకర్తల సమస్యలు పట్టించుకోక పోవడం దారుణం అన్నారు.ఈదొరకు ప్రజల కష్టాలు పట్టవని,ఇక శాశ్వతంగా దొరకు సెలవు ఇవ్వడానికి ప్రజలు డిసైడ్ అయ్యారని ఆయన అన్నారు. పేదల పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి రానుందని ఇక మన కష్టాలు తీరనున్నాయన్నారు.తెలంగాణలో అధికారంలోకి వస్తే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500, టీఎస్ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలుచేస్తామని ఆమె వెల్లడించారు. రైతు భరోసా కింద ఎకరాకు రైతుకు ఏడాదికి రూ.15 వేలు, కౌలు రైతుకూ ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, వరి పంటకు క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్, సామాన్యులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు శంకర్ వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరి యాదవ్, కర్ణాకర్ రెడ్డి, రాంరెడ్డి, చెదురువెల్లి భాస్కర్ గౌడ్, రావుల పెంటయ్య, తుమ్మల గోపాల్, రూప్లా నాయక్, అనసూయమ్మ, రఘు, నర్సింలు, సీతా రాములు తదితరులు పాల్గొన్నారు.



## "లింబో" సినిమా షూటింగ్ సందడి..

**హైదరాబాద్,విశాల భారతి:** ఎస్.ఎస్.వి.క్రియేషన్స్ సమర్పించు సందేశాత్మక చిత్రం "లింబో" సినిమా షూటింగ్ నెల్లూరు రూరల్ 4వ మైలు విద్యా విహార్ స్కూలు లో 2రోజు షూటింగ్ కొనసాగింది. ఈచిత్రంలో నటీనటులుగా మురళీమోహన్ రాజు, రూపా రెడ్డి, శ్వేతశ్రీ, తేజశ్రీ, బిందు మాధురి, దియా, పవన్, శ్రవణ్, సోనూ, స్వప్న, భవాని, శ్యామల, సూర్య, అభి, నారాయణమ్మ నటించారు. ఈచిత్రానికి సాంకేతిక నిపుణులుగా కెమెరా మెన్ వడ్డె వెంకటేష్, కోడైరెక్టర్ కువ్వారపు నాగేశ్వరావు, చిత్ర నిర్మాత కోడూరు శైలజ, సంగీతం అశోక్షన్లోకేష్, సుధాకర్ రెడ్డి కె.మురళీమోహన్ రాజు దర్శకులుగా వ్యవహరించారు.

విశాలభారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
ఆదివారం,
01 అక్టోబర్ 2023
హైదరాబాద్





# బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్ద పీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర వేద శాస్త్ర ప్రవర్తక సభ
- మూడు రోజుల పాటు చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్ష సభలు



**పటాన్ చెరువిశాలభారతి:** సీఎం కేసీఆర్ నాయకత్వంలో బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సౌజన్యంతో.. పటాన్ చెరు, రామచంద్రాపురం బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన మూడు రోజుల తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్తక సభ చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్షల కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి చతుర్వేద సదస్సు, తెలంగాణ విద్వత్ పరీక్ష సభలకు పటాన్చెరు వేదికగా నిలవడం సంతోషకరమన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలోనూ పేద బ్రాహ్మణులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి కోసం నిరంతరం పరితపించే సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని నిన్ను మనసుతో ఆశీర్వదించాలని వేద బ్రాహ్మణులను కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి దంపతులు, బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువ

- హెచ్ సి యూలో జాషువ 128వ జయంతి ఉత్సవాలు
- ఘనంగా నిర్వహించిన బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్(బిఎస్ఎఫ్)

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కవికోకిల గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవాలను బహుజన స్టూడెంట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. జాషువా జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిధులుగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా జాషువను ఉద్దేశించి "జాషువా కవిత్వంలో దేశభక్తి" అనే అంశంపై మాట్లాడారు.జాషువా తెలుగు సాహిత్యానికి అందించిన సేవలను, సామాజిక అభ్యుదయం కోసం ఆయన పాటుపడిన అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆచార్య పిల్లలమర్రి రాములు,ఆచార్య బాణాల భుజంగ రెడ్డి,జాషువా కవిత్వంలో దళిత,బహుజన తత్వం గురించి కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పసునూరి రవీందర్, జాషువా సాహిత్యంలో దార్శనికత అనే అంశంపై మానస ఎండ్లూరి లు మాట్లాడారు.జాషువా సాహిత్యంలో ప్రాపంచిక దృక్పథం అనే అంశంపై గురుకుల డిగ్రీ లెక్చరర్ గా పని చేస్తున్న డా.భారతి ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి గుంటి రోహిత్ పరిశోధక విద్యార్థి సభాధ్యక్షత వహించారు.బహుజన్ స్టూడెంట్స్ ఫ్రంట్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.




# ఓట్ల కోసం గ్రామాల్లోకి మద్యం సీసాలతో "క్యూ" కడుతారు జాగ్రత్త..

- ప్రజలకు కావలసిన స్వచ్ఛమైన మంచినీళ్లు అందిద్దాం
- ప్రజల ఆరోగ్యం కాపాడుదాం
- బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్ నగర్ ,విశాలభారతి:** నియోజకవర్గంలోని యాభై గిరిజన తండాల్లో స్వచ్ఛమైన జలాన్ని అందించాలనే ఉద్దేశంతో నమో సేవలాల్ శుద్ధ జలం కార్యక్రమం చేపట్టి తండాల్లో యాభై వాటర్ ప్లాంట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుందని పాలమూరు ట్రస్ట్ అధినేత, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఫరూఖ్ నగర్ మండలం సోలిపూర్ చెర్ల తండా లో విష్ణువర్ధన్ రెడ్డి వాటర్ ప్లాంట్ నిర్మాణంకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తాండా వాసులకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందుబాటులో లేక వేరే గ్రామాలకు పోతూ ఎన్నో అవస్థలు పడుతుండటం కళ్లారా చూసి వీరికి స్వచ్ఛమైన శుద్ధ జలాన్ని అందించాలనే ఉద్దేశంతో నమో సేవలాల్ శుద్ధ జలం పథకం ద్వారా స్వచ్ఛమైన త్రాగు నీరు అందిచాలనే వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టానని అన్నారు. ఓట్ల కోసం గ్రామాల్లోకి మద్యం సీసాలతో క్యూ కడుతారు అలాంటి వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలని కోరారు. మద్యం సీసాలతో మభ్యపెట్టే నాయకులను ఊరు పొలిమేర దాటే వరకు తరిమికొట్టాలని అన్నారు.అభివృద్ధి చేసేవారికే అవకాశం ఇవ్వాలి. దొంగ హామీలతో కాలం వెల్లబుచ్చే వారికి ఓటు ద్వారా కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. మీ యొక్క ఆశీర్వాదం ఉంటే మీ ఇంటి పెద్ద కొడుకులా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన విష్ణువర్ధన్ రెడ్డికి తాండా వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, శ్యామ్ సుందర్ రెడ్డి, తాండా వాసులు మోహన్ నాయక్, వెంకటేష్ నాయక్, రవి నాయక్, బాలు నాయక్, రాజు నాయక్, శ్రీను నాయక్, పాండు నాయక్ పాల్గొన్నారు.



# షాద్ నగర్ లో అంగన్వాడీల బిక్షాటన

**సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె మరింత ఉధృతం.**

**షాద్ నగర్,విశాలభారతి:** తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీలు హెచ్చరించారు. షాద్ నగర్ నియోజకవర్గంలో దాదాపు 360 మంది అంగన్వాడీలు 360 మంది ఆయాలు మొత్తం 720 మంది అంగన్వాడీ సిబ్బంది బ్రతుకులు రోడ్లపై పడ్డాయి. శనివారం షాద్ నగర్ పట్టణంలో అంగన్వాడీలు భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఇల్లు తిరుగుతూ తమ గోడును వెళ్ళబోసుకుంటూ బిచ్చం ఎత్తుతుండడం అందరిని కలిసివేసింది. ప్రతి ఇంటికి వెళ్లి తమ సమస్యలను వారికి వివరిస్తున్నారు. అంగన్వాడీలు చేస్తున్న పనులు ప్రభుత్వం వారిని చేస్తున్న నిర్లక్ష్యం గురించి వివరిస్తున్నారు. రోడ్లపై దుకాణ సముదాయాలు, బాటసారులను, వాహనదారులను వద్ద బిక్షాటన చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.నిర్బంధం విధిస్తే పోరాటం మరింత ఎగిసిపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన, నిరసన వ్యక్తం చేసిన, వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. అందుకే సమ్మెకి పోవాల్సి వచ్చిందని అన్నారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రమాద భీమా 20 లక్షలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, ప్రతి సెంటర్ కు రెండు లక్ష రూపాయలు కేటాయించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మె జరుగుతుందని అన్నారు. తాము స్వతంత్ర దేశంలోనే ఉన్నామని, అంగన్వాడీలు సమ్మెలో ఉంటే ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పోలీస్ కేసులు పెడతామని రాష్ట్రవ్యాప్తంగా కొన్నిచోట్ల బెదిరింపులు కూడా వస్తున్నాయని అన్నారు. ప్రభుత్వము వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.

# వినాయకుని నిమజ్జనంలో విషాదం

**ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి**



**షాద్ నగర్,విశాలభారతి:** వినాయకుడిని నిమజ్జనంలో విషాదం చోటు చేసుకుంది. వినాయకుడిని చెరువులో నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు చెరువులో మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి నిమజ్జనం కార్యక్రమాన్ని గ్రామస్తులు చేపట్టారు. వినాయక నిమజ్జనంలో భాగంగా గ్రామ సమీపంలో ఉన్న గొల్లోని చెరువుకు వినాయకుడిని తీసుకువెళ్లారు. వినాయకుడిని చెరువులో నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు గ్రామానికి చెందిన యువకుడు బుర్ర రమేష్ చెరువులో పడి మునిగిపోయాడు. గమనించిన తోటి స్నేహితులు రమేష్ ను బయటకు తీసే ప్రయత్నం చేశారు. రమేష్ కు ఈత రాకపోవడంతో మృతి చెందాడు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి షాద్ నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.





# గృహలక్ష్మితో పేదల సొంతింటి కల సహకారం

- **అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**
- **117 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాల పంపిణీ**

**పటాన్ చెరువిశాలభారతి** : గృహలక్ష్మి పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. జ్యోతి రెడ్డితో కలిసి ఆయన 117 గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరైన లబ్ధిదారులకు 10,000 రూపాయల చొప్పున ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆర్థికంగా సహాయం చేస్తానని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు గృహలక్ష్మి పథకం వరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ కమిషనర్ ఏ.జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, యునుస్, మున్సిపల్ ఆర్ఓ వెంకటరామయ్య, ఏఈ ప్రవీణ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న చంద్రారెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతి నగర్ కాలనీలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెత్త చదారాలను చక్కబట్టలో వేసి బయటకు పంపించాలని పేర్కొన్నారు. స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం కాలనీలో ర్యాలీగా తిరిగారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మి, శ్రీమన్నారాయణ, శేఖర్, విజయ్, మాధవ్, రాజేశ్వరి, మున్నా తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తా

**ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,విశాలభారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ ఎన్నో ఏళ్ల సమస్యలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మాదాపూర్ డివిజన్ పరిధిలోని సంకల్ప్ అపార్ట్మెంట్స్ కాలనీలో జలమండలి ఆధ్వర్యంలో రూ.2 కోట్ల10 లక్షల అంచనావ్యయంతో చెపట్టబోయే మంజీర మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్,జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సంకల్ప్ అపార్ట్మెంట్స్ వాసుల ఎన్నో ఏండ్ల సమస్య నేటితో పరిష్కారమైందన్నారు.మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి స్వచ్ఛమైన మంచి నీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.అసంపూర్తిగా మిగిలిపోయిన మంచి నీటి పైప్ లైన్ నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం ద్వారా కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గాంధీ గారికి, కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజలమండలి అధికారులుజీఎం రాజశేఖర్, మేనేజర్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్,గౌస్, సంకల్ప్ వాసులు సుందర్ రావు,చైతన్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వార్డు మెంబర్లు,ఏరియా కమిటి మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు ప్రజాగర్జన కదలిరండి

**బిజెపి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి.**



**షాద్ నగర్,విశాలభారతి:** పాలమూరు ప్రజాగర్జన లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం మహబూబ్ నగర్ కు రానున్నారని అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని బిజెపి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ప్రపంచ దేశాలే నరేంద్ర మోడీ రాక కోసం ఎదురుచూస్తున్న తరుణంలో మన గడ్డపై అడుగుపెడుతున్న మోడీ సభ కోసం భారీసంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కదలివచ్చి కదం తొక్కా లని ఆయన అన్నారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి తెలంగాణలో కాషాయ జెండా ఎగరేయడం తధ్యమన్నారు. బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేస్తుందని, అదేవిధంగా ఎన్నో కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం కూడా జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని నిధులు ప్రజలకు చేర్చేలా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు కూడా తమవేనని డబ్బా కొట్టుకునే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

# సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రజా సేవే లక్ష్యంగా ప్రజలే కుటుంబంగా భావిస్తూ అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆలోచిస్తూ వారికి కావలసిన మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సేవలు ఎల్లప్పుడు ముందుంటుందని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.శనివారం గచ్చిబౌలి డివిజన్ లోని రాయదుర్గం వార్డ్ కార్యాలయంలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించి 400 మందికి కంటి అద్దాలను ఆయన పంపిణీ చేశారు.

ప్రజలను దోచుకు తినే ప్రభుత్వాలు పోయి ప్రజా రంజక ప్రభుత్వాలు రావాలని ట్రస్ట్ సెక్రటరీ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ అన్నారు.ప్రజల చేత ప్రజల కొరకై ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజాహితం కోరి పనిచేయాలని ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్నాను పొందాలని ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు ట్రస్టు కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని, రానున్న రోజుల్లో ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల పక్షాన నిలబడి రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేస్తూ వారి కష్టసుఖాల్లో తోడుంటామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి రవి కుమార్ యాదవ్ ను భారీ మెజరిటీతో గెలిపిస్తే మరింత సేవా కార్యక్రమాలు,అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజా రంజక పరిపాలన సాగిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, నరేంద్ర ముదిరాజ్,కృష్ణ ముదిరాజ్,ఈగ సుధాకర్, నరేందర్ యాదవ్,అశోక్ , దయాకర్,రమేష్ యాదవ్, శ్యామ్ యాదవ్,సామ్రాట్ గౌడ్ ,హనుమంతు నాయక్, మల్లేష్ రెడ్డి,సందీప్ రెడ్డి, వెంకటేష్,తదితులు పాల్గొన్నారు.



# జనరల్ స్థానాల్లో మాలలకు అవకాశం కల్పించాలె

**తెలంగాణ మాల సంఘాల జేఏసీ.**

**ముషీరాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో కూడా మాలలకు అవకాశం కల్పించాలని తెలంగాణ మాల సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయంలో చైర్మన్గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బక్కి వెంకటయ్యను మాల సంఘాల జేఏసీ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు బేర బాలకిషన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో మాల భవన్ కు 5 ఎకరాల స్థలం వెంటనే కేటాయించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ ద్వారా మాలలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రవి, రావుల అంజన్న తదితరులు పాల్గొన్నారు..

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
05
ఆదివారం,
01 అక్టోబర్ 2023
హైదరాబాద్



## ఓల్డ్ విలేజ్ లడ్డు వేలం పాట 12 లక్షల 54,000

- వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న కొత్వాల్ బాల కృష్ణ రెడ్డి,
- హిరణ్యం మాలను మూడు లక్షల ఐదు వేలకు వేలంపాటలో దక్కించుకున్న తూపాల్లి విజయ భాస్కర్ రెడ్డి

**జిన్నారం, విశాల భారతి:** బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కూడళ్లలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను పుర ప్రముఖులు దర్శించుకున్నారు. ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా బొల్లారం ఓల్డ్ విలేజ్ లో ఏర్పాటుచేసిన భారీ గణనాధుని వద్ద పుర ప్రముఖుల సమక్షంలో లడ్డు వేలం పాటను నిర్వహించారు. అనేకమంది పాల్గొనగా చివరకు కొత్వాల్ బాల కృష్ణ రెడ్డి 12 లక్షల 54 వేల రూపాయలకు దక్కించుకున్నారు. దేవునికి అలంకరించిన హిరణ్యం మాలను మూడు లక్షల ఐదువేల రూపాయలకు తుపల్లి విజయభాస్కర్ రెడ్డి దక్కించుకున్నారు. అనంతరం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం పుర ప్రముఖులు, యువకులు మరియు బొల్లారం సాయిబాబా టెంపుల్ ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలు మెచ్చేలా, ప్రజలకు నచ్చేలా అభివృద్ధి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ.14 కోట్లతో కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ సమగ్ర అభివృద్ధి
- జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 10 కోట్ల రూపాయల నిధుల కేటాయింపు

**పటాన్ చెరువిశాలభారతి :** ప్రజలు మెచ్చేలా, ప్రజలకు నచ్చేలా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో రెండు గ్రామాలకు 10 కోట్ల రూపాయలు కేటాయించి ప్రతి కాలనీలో సిసి రోడ్లు నిర్మించామని పేర్కొన్నారు. అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాలలో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లను శనివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణాలకు దీటుగా శరవేగంగా విస్తరిస్తున్న కిష్టారెడ్డిపేట, పటేల్ గూడ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పదేళ్లలో రెండు గ్రామాలు పట్టణాల స్థాయికి చేరుకున్నాయని, నూతన కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని కాలనీలలో, గల్లీలలో సిసి రోడ్లు అంతర్గత మురుగునీటి కాలువలు, ఇంటింటికి మిషన్ భగీరథ కనెక్షన్లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో పాటు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, నీతీశా శ్రీకాంత్, ఉపసర్పంచులు ఫహీం, జానకి జ్ఞానేశ్వర్, ఎంపీడీవో మల్లీశ్వర్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.



## వినాయకుని మండపం దగ్గర ముగ్గుల పోటీలు

**అల్వాల్,విశాలభారతి:** వెస్ట్ వెంకటాపురంలోని వెంకట సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుని మండపం దగ్గర ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. ఈ పోటీలు కాలనీవాసుల అందరిని అలరించాయని జీఎస్ వీణ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నర్సింగ్ రావు, రంగారావు, ప్రతాప్ సింగ్, రామరాజు, అవినాష్ కుమార్, అభిలాష్ కుమార్, సాయి



ప్రసాద్, సూరజ్ యాదవ్, దీపక్ లాల్ యాదవ్, పవన్ లాల్ యాదవ్, తరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పటాన్ చెరువిశాలభారతిః** లయన్స్ క్లబ్ పటాన్ చెరు ఆధ్వర్యంలో సిద్ధార్థ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం పట్టణంలోని లైన్స్ క్లబ్ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ. శారద నిర్వహణలో జనరల్ మెడిసిన్, హెల్త్ చెకప్, మధుమేహం పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రోగ్రామ్స్ చైర్మన్ ఎం జైపాల్, జోన్ చైర్మన్ ఎం. వెంకటేశ్వర్లు, అధ్యక్షులు లైన్ కేపిఎం రెడ్డి, సెక్రెటరీ మీర్ మోహియొద్దీన్, ట్రెజరర్ మతిన్, నిర్వహణ కమిటీ అధ్యక్షులు అమరేంద్ర, క్లబ్ సభ్యులు అబ్దుల్ బాసిత్, వైద్య బృందం పాల్గొన్నారు.



## అందరికీ అందుబాటులోకి కంటి హస్పిటల్

**అల్వాల్ మొదటి కంటి హాస్పటల్**
**కార్పొరేట్ స్థాయిలో ఆత్యాధునిక మిషనరీలతో ఏర్పాటు**

**అల్వాల్, విశాలభారతి:** ఓల్డ్ అల్వాల్ లోని రిట్రీట్ కాలనీలో అందరికీ అందుబాటులో కంటి హాస్పటల్ ను కార్పొరేటర్ రాజ్ నాథ్ జితేందర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్ పెట్టడానికి గల ముఖ్య కారణం చుట్టుపక్కల కంటికి సంబంధించిన హాస్పటల్ ఒకటి కూడా లేకపోవడం వల్ల ఎంతోమంది స్థానిక ప్రజలు బయటికి వెళ్లి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో వాళ్ళందరినీ దృష్టిలో పెట్టుకొని అందరికీ దగ్గరలో మంచి వైద్య సేవలు అందించటం కోసం రిట్రీట్ కాలనీలో హాస్పిటల్ ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా హాస్పిటల్ లో పెద్ద చిన్న అనే తారతమ్యం లేకుండా అందరికీ మంచి వైద్యం అందించడం ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. బలవంత్ రెడ్డి, సురేష్ రెడ్డి, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.






## ఇంజనీరింగ్ విద్యార్థుల సిటీ అండ్ క్యాంపస్ టూర్

**ఓయూ, విశాలభారతి:** ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బిఈ మెదటి సంవత్సరం విద్యార్థులు శనివారం సిటీ అండ్ క్యాంపస్ టూర్ కు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.శ్రీరాం వెంకటేష్ జెండా ఉపారు. విద్యార్థులు నగరంలో ,ఉస్మానియా విశ్వవిద్యాలయం లో వివిధ పర్యాటక మరియు ఐటీ,టెక్నాలజీ,అసెంబ్లీ, అంబెడ్కర్ విగ్రహం, పలు నగరంలో ఉన్న సాఫ్ట్వేర్ కంపెనీలు సందర్శించారు. వీటితో పాటుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పర్యటించారు. ప్రిన్సిపాల్ ప్రో. శ్రీరాం వెంకటేష్, వెస్ ప్రిన్సిపల్ ప్రో.చంద్ర శేఖర్, డా.ప్రసన్న,డా.భారతి,రాజేందర్, శ్రావ్య, తో పాటుగా 10 టూర్ కో ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.



## కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ టూర్

**ఓయూ,విశాలభారతి:** ఓయూ టెక్నాలజీ కళాశాల బీటెక్ 4వ, సంవత్సరం కెమికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు నల్లగొండ జిల్లా లోని విష్ణుపురం వాడపల్లిలోని ఇండియా సిమెంట్స్ కంపెనీ చూడడానికి ఇండస్ట్రియల్ విసిట్ ను ఏర్పాటు చేశారు. ఈ టూర్ ను కెమికల్ ఇంజినీరింగ్ హెడ్ ప్రో. ఎస్. శ్రీను నాయక్ ప్రారంభించారు. పలువురు విద్యార్థులు టూర్ కు తరలి వెళ్లారు. ఇలా టూర్స్ తో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com




ఆదివారం, 01 అక్టోబర్ 2023
హైదరాబాద్





# ఎస్సీ కాలనీలో గణనాథుడి కలశం కైవసం చేసుకున్న పల్లె రమేష్

**ఎల్బీనగర్, విశాల భారతి:** బైరామల్‌గూడ ఎస్సీ కాలనీలో నివాసముండే పల్లె రమేష్, గణనాథుని నవరాత్రులు పూజించి ఆయన వేలంపాటలో కలశం కైవసం చేసుకున్నాడు. భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించి, దేవుడి కృప కటాక్షం, మన్ననలు పొందాలని ఉద్దేశంతో కలశం తీసుకోవడం ఆనందంగా ఉందని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అతని భార్య రవళి, కూతుళ్లు చంద్రజా, తులసి తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేద దళితులకి అందని ద్రాక్షగా దళిత బంధు

- దళిత బంధు అంత అయోమయం
- శామీర్ పేట్ గ్రామం లో హాట్ టాపిక్ గా మారినా దళిత బంధు
- ఎవరికోసం ఈ బందులు.?
- బి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులకేనా

**శామీర్ పేట్,విశాలభారతి:** శామీర్ పేట్ మండల కేంద్రంలో దళిత బంధు నిజమైన నిరుపేదలకు కాకుండా అధికార పార్టీలో ఉన్న గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు కు, భూములు, కార్లు, జెసిబిలు, ఉన్న వారికే దళిత బంధు కేటాయిస్తే తినడానికి తిండి లేక ఏనో ఇబ్బందులు పడుతున్న దళితులు పరిస్థితి ఎంటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉండటానికి ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న పేదవారు ఎంతోమంది ఉన్నారు. వారికోసం ఆలోచన కూడా చేయని రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల్లో ఓట్లు గుంజటం కోసం ఇలాంటి బంధులు ఇస్తున్నారు. మండలంలోని నిరుపేదలు ఎవరికీ కనిపించటం లేదు. నిజమైన లబ్ధిదారులకు దళిత బంధు కేటాయించకుండా అన్ని వసతులు ఉన్నా వారికి దళిత బంధు ఎందుకు అని ఎంపీపీ ప్రశ్నించినందుకు ఒక మహిళా ప్రజా ప్రతినిధి అని కూడా చూడకుండా తాగిన మత్తులో వార్డు మెంబర్ ఇష్టానుసారంగా మాట్లాడారు. నా పేరు ఎందుకు చెప్తున్నావ్ నువ్వేం చేసుకుంటావో చేసుకో కానీ నా పేరు ఎక్కడా కూడా చెప్పకు అని బెదిరింపులకు పాల్పడుతున్నారు. నిజానికి ఎవరు నిరుపేదలు ఉన్నారో చూసి వారి ఇళ్లల్లోకి వెళ్లకుండా ఎలాంటి విచారణ జరపకుండా మంత్రికి నచ్చిన వారికి లేదంటే మండల అధ్యక్షుడు ఎవరి పేరునైతే ప్రపోజల్ చేస్తాడో వారికే ఏ బంధైన లభిస్తుంది. అని గ్రామస్తులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో సర్వే నిర్వహించి తమకు దళిత బంధు అందేలా న్యాయం చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.




# ప్రజాసేవ చేయడానికి వచ్చా..

**ముషీరాబాద్ నుండి టికెట్ ఆశిస్తున్న డిఎస్ రెడ్డి..**

**ముషీరాబాద్,విశాల భారతి:** 20 సంవత్సరాలపాటు ఎయిర్ ఫోర్సులో దేశ సేవ చేసిన తాను ఇప్పుడు ప్రజాసేవ చేయడానికి ముందుకు వస్తున్నట్లు ముషీరాబాద్ నియోజకవర్గం బిజెపి టికెట్ ఆశిస్తున్న డిఎస్ రెడ్డి తెలిపారు. శనివారం గాంధీ నగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా పేదలకు సెక్యూరిటీ సర్వీసులో ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు రెండు కోట్ల మందికి ఉపాధి కల్పిస్తున్నానని చెప్పారు. 25 సంవత్సరాలుగా సాయి గ్రూప్ ఎండిగా ఉంటూ దాదాపు పదివేల మందికి సెక్యూరిటీ, బ్యూటిషన్, టైలరింగ్ తదితర అంశాల్లో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించినట్లు తెలిపారు. కరోనా సమయంలోను ఎంతో మంది ఆర్థిక వస్తు రూపేనా సహకారం అందించినట్లు వివరించారు. ఉన్నత విద్యావంతుడైన తనకు ముషీరాబాద్ ప్రజలు ఆదరిస్తారని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి నాయకులు ప్రవీణ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలకు అందెల శ్రీరాములు పరామర్శ

**మహేశ్వరం, విశాల భారతి:** అంగన్వాడీ టీచర్లు దశాద్ధాలుగా పని చేస్తున్నా... కనీస వేతనాలు, ప్రభుత్వ గుర్తింపు ఇవ్వడం లేదని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్ చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అరెస్ట్ అయ్యి మహేశ్వరం పీఎస్‌లో ఉన్న అంగన్వాడీ టీచర్లను అందెల పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. మంత్రులు సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వారి సమస్యలను చెప్పుకుని వినతి పత్రం ఇచ్చే హక్కు కూడా లేదా అని మండిపడ్డారు. పోలీసులు సూదులతో గుచ్చి.. నాలుగు కిలోమీటర్లు పరుగులు తీయించి మహిళలపై తమ దాష్టీకత్వాన్ని ప్రదర్శించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీల పోరాటానికి ఎల్లవేళలా మద్దతు ఉంటుందని శ్రీరాములు యాదవ్ హామీ ఇచ్చారు. బీజేవైఎం అధ్యక్షుడు శ్రవణ్ సహా బీజేపీ నాయకులు ఉన్నారు.




# స్వచ్ఛభారత్ లో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేయండి

**శామీర్ పేటలో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో రోడ్లను క్లీన్ అండ్ గ్రీన్**

**శామీర్‌పేట,విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ సాగర్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పిలుపుమేరకు శనివారం శామీర్‌పేట గ్రామంలో కెనరా బ్యాంక్ శామీర్‌పేట బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ సాగర్, అసిస్టెంట్ మేనేజర్ నరేష్, బ్యాంక్ అధికారులు సంజయ్, సిబ్బంది స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలోని రోడ్లను చీపుర్లు పట్టుకొని ఊడ్చుతు చెత్త చెదారాన్ని తొలగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఇండియన్ బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్లు, శామీర్‌పేట గ్రామ నాయకులు, వాలంటరీలు, శామీర్‌పేట పంచాయతీ సూపర్వైజర్ మనోరా, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందిస్తాం

- అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందిస్తాం
- పూర్తి పారదర్శకతతో దళారుల ప్రమేయం లేకుండా ఇళ్ల కేటాయింపు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** దళారుల ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మూడో విడత డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రూపాయి ఖర్చు లేకుండా పైసా అప్పు లేకుండా అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. విడతలవారీగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అభయం ఇచ్చారు. అక్టోబర్ రెండవ తేదీన లబ్ధిదారులకు ఇల్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పటాన్చెరు వ్యవసాయ



మార్కెట్ కమిటీ చైర్మన్ విజయకుమార్, కార్పోరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.